సేవా కార్యక్రమాలు చేపట్టాలి



ప్రారంభోత్సవంలో కార్పొరేటర్‌ ఉప్పలపాటి శ్రీకాంత్‌

మియాపూర్‌: డివిజన్‌ పరిధిలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో లయన్స్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో నీటి బోర్‌వెల్‌ను కార్పొరేటర్‌ ఉప్పలపాటి శ్రీకాంత్‌ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన లయన్స్‌ క్లబ్‌ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మదన్‌మోహన్‌, శ్రీలక్ష్మి, కృష్ణయ్య, బాలాజీ, వినోద్‌ కుమార్‌, యూసఫ్‌, స్థానిక నాయకులు ప్రతాప్‌ రెడ్డి, మోహన్‌ ముదిరాజ్‌, మహేందర్‌ ముదిరాజ్‌, లయన్స్‌ క్లబ్‌ సభ్యులు శ్రీనివాస్‌, రాజు, హన్మంత్‌ రావు పాల్గొన్నారు.

పదవీ విరమణ సాఫీగా జరిగేలా చేయడమే లక్ష్యం

పటాన్‌ చెరు టౌన్‌: పదవీవిరమణ పొందిన నెలలోనే పెన్షన్‌ ప్రయోజనాలను మంజూరు చేసే ప్రక్రియను క్రమబద్ధీకరించడం, పదవీ విరమణ సాఫీగా జరిగేలా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ప్రాంతీయ ప్రావిడెంట్‌ ఫండ్‌ కమిషనర్‌ విశాల్‌ అగర్వాల్‌ అన్నారు. మంగళవారం పదవి విరమణ చేసిన వారికి పెన్షన్‌ చెల్లింపు ఆర్డర్‌ కాపీలను అందచేశారు. కార్యక్రమంలో ప్రాంతీయ ప్రవీణ్‌ ఫండ్‌ కమిషనర్‌– 2 ప్రశాంత్‌ ప్రియదర్శి, అకౌంట్స్‌ ఆఫీసర్‌ అబ్దుల్‌, అజీమ్‌ తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ కూలర్‌ అందజేత

శేరిలింగంపల్లి: లయన్స్‌ క్లబ్‌ ఆఫ్‌ హోప్‌ ఆధ్వర్యంలో మంగళవారం శేరిలింగంపల్లి ప్రాథమిక హెల్త్‌ సెంటర్‌కు వాటర్‌ కూలర్‌ను అందించారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్యులను సత్కరించారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో లయన్స్‌ క్లబ్‌ ప్రతినిధులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్‌ ఆఫ్‌ హోప్‌ జిల్లా కార్యదర్శి కొండా విజయ్‌కుమార్‌, సభ్యులు మధుప్రసాద్‌రెడ్డి, కృష్ణ, నాగరాజు, మారం వెంకట్‌, ప్రసాద్‌, కాశీనాథ్‌ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌ క్లబ్‌ చేయూత

చందానగర్‌ : బ్లడ్‌ కేన్సర్‌తో బాధపడుతున్న మియాపూర్‌కు చెందిన అక్షయ్‌ తేజకు లయన్స్‌ క్లబ్‌ ఆఫ్‌ హోప్‌ చేయూత అందించింది. మంగళవారం చందానగర్‌ హుడా కాలనీలో లయన్స్‌ క్లబ్‌ ఆఫ్‌ హోప్‌ వ్యవస్థాపక అధ్యక్షులు కొండ విజయ్‌ కుమార్‌, క్లబ్‌ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి రూ.50వేలు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌ క్లబ్‌ సభ్యులు రమణ, మధుసూదనరెడ్డి, శాంతిభూషణ్‌రెడ్డి, మారం ప్రసాద్‌, విజయ్‌ భాస్కర్‌ గుర్రం, రాజశేఖర్‌, విష్ణుమూర్తి, రవీందర్‌ పాల్గొన్నారు.



నాయినమ్మకుంట చెరువు వద్ద పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

చెరువు సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలి

మియాపూర్‌ : నియోజకవర్గంలో అన్ని చెరువులను సుందరీకరిస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. డివిజన్‌ పరిధిలోని లక్ష్మీనగర్‌ కాలనీలో నాయినమ్మకుంట చెరువు సుందరీకరణ పనులను కార్పొరేటర్‌ ఉప్పలపాటి శ్రీకాంత్‌, ఇరిగేషన్‌ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్‌ అధికారి డీఈ నళిని, ఏఈ పావని, ఐటీ సంస్థ ప్రతినిధులు రామ్‌ బొట్ల, కాలనీ అసోసియేషన్‌ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్లు జలమయం

కూకట్‌పల్లి: కైత్లాపూర్‌ ఫ్లైఓవర్‌ పరిసరాలు సోమవారం కురిసిన వర్షానికి జలమయమై రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉమామహేశ్వరాలయం పక్కన చెత్తను పోస్తుండడంతో ఆ ప్రాంతం డంపింగ్‌ యార్డుగా తయారైంది. అధికారులు ఈ సమస్యలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్‌



మియాపూర్‌ : ద్విచక్రవాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని మియాపూర్‌ పోలీసులు అరెస్ట్‌ చేసి రిమాండ్‌కు తరలించారు. డిఐ రమేష్‌ నాయుడు, ఎస్‌ఐ నర్సింహారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... యూసుఫ్‌గూడకు చెందిన శశికాంత్‌, గోకుల్‌ ప్లాట్స్‌కు చెందిన యశ్వంత్‌ స్నేహితులు. శశికిరణ్‌ బిటెక్‌ చేస్తుండగా యశ్వంత్‌ ప్రైవేటు ఉద్యోగి. జల్సాలకు అలవాటుపడి ద్విచక్ర వాహనాలు తస్కరిస్తూ అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నారు. ఈ క్రమంలో మియాపూర్‌ గోకుల్‌ ప్లాట్స్‌లోని వెంకటరమణ కాలనీకి చెందిన జి.చంద్రశేఖర్‌రెడ్డి ఎరుపురంగు రాయల్‌ ఎన్‌ఫీల్డ్‌ వాహనాన్ని తన ఇంటిముందు పార్క్‌ చేశాడు. ఈ నెల 22వ తేదీ చూడగా వాహనం కనిపించలేదు. దీంతో బాధితుడు చంద్రశేఖర్‌ రెడ్డి మియాపూర్‌ పోలీస్‌ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు మియాపూర్‌ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు. దర్యాప్తులో భాగంగా శశికిరణ్‌, యశ్వంత్‌లను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారు. వారి వద్దనుండి మూడు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని అరెస్ట్‌ చేశారు. వీరిపై మియాపూర్‌లో రెండు కేసులు, కేపీహెచ్‌బీలో ఒక కేసు నమోదై ఉన్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్‌ ఉండని ప్రాంతాలు

మియాపూర్‌ : మదీనాగూడ సబ్‌స్టేషన్‌ పరిధిలో విద్యుత్‌ మరమ్మతుల కారణంగా విద్యుత్‌ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ శ్రీనివాస్‌ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు దత్తసాయి నగర్‌, అరబిందో కాలనీ, బాలాజీనగర్‌, శ్రీరంగపురం కాలనీ, అదేవిధంగా మధ్యాహ్నం 3 గంటల నుండి 4.30 గంటల వరకు జేపీఎన్‌నగర్‌, నాగార్జున ఎన్‌క్లేవ్‌, డాక్టర్‌ రెడ్డి ల్యాబ్స్‌ ప్రాంతాల్లో విద్యుత్‌ ఉండదని తెలిపారు.

అవగాహన ర్యాలీ

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని గీతాంజలి స్కూల్‌ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులచే రక్తదాన అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్‌పల్లి డివిజన్‌ కార్పొరేటర్‌ జూపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రక్తదానం చేయడం వల్ల నిండు ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానంపై కలిగి ఉండాలని సూచించారు.

ఇద్దరు ఆత్మహత్య

చందానగర్‌ : పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చందానగర్‌ పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు.. వరంగల్‌ జిల్లా చెన్నారావ్‌పేట మండలం అమీనాబాద్‌కు చెందిన గుగులోతు సుమన్‌ (35) 6 నెలల క్రితం తెల్లాపూర్‌కు వచ్చి కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. కాగా 5 సంవత్సరాల క్రితం భార్యను వదిలేసి వేరే మహిళతో కలిసి నగరానికి వచ్చాడు. మంగళవారం చందానగర్‌లోని పోస్టాఫీస్‌ వద్ద పురుగుల మందు తాగి మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

మరో ఘటనలో మహిళ ..

ఫ్యానుకు ఉరేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన చందానగర్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. అరుణ శివాజీ పాటిల్‌ (30) ఐటీ ఉద్యోగి. నల్లగండ్లలోని అపర్ణ సైబర్‌ కమ్యూనిటీ బి–805లో నివాసముంటున్నారు. అరుణ చెల్లెలు భర్త నీలేష్‌తో గొడవపడి మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో సీలింగ్‌ ఫ్యానుకు చున్నీతో ఉరేసుకొంది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

నేటితో ముగియనున్న వస్త్ర ప్రదర్శన

శ్రీనగర్‌కాలనీ: నేషనల్‌ సిల్క్‌ ఎక్స్‌పో బుధవారంతో ముగియనుంది. పటోలా, చందేరి, పోచంపల్లి, వెంకటగిరి, గద్వాల, బెనారస్‌, ధర్మవరం చీరలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. చేనేత కళాకారులు వారి ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందించాలనే ఉద్దేశంలో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశామని నిర్వాహకులు జయేష్‌గుప్తా తెలిపారు.

వైద్యుల దినోత్సవం.. డాక్టర్లకు సన్మానం



హెచ్‌సీయూలో డాక్టర్లను సన్మానించిన వీసీ ప్రొఫెసర్‌ బీజేరావు తదితరులు



శేరిలింగంపల్లి అర్బన్‌ ప్రైమరీ హెల్త్‌ సెంటర్‌లో.. కార్పొరేటర్‌ నాగేందర్‌యాదవ్‌ తదితరులు

రాయదుర్గం: జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం పలువురు డాక్టర్లను సన్మానించారు. గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ క్యాంపస్‌లో ఎర్త్‌అండ్‌ స్పేస్‌ సైన్స్‌ విభాగం కాన్ఫరెన్స్‌ హాల్‌లో ఫ్రెండ్స్‌ వెల్ఫేర్‌ అసోసియేషన్‌, హైదరాబాద్‌ డాక్టర్స్‌ ఫోరమ్‌ సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్‌సీయూ వీసీ పలువురు డాక్టర్లను ఆయన సన్మానించారు. డాక్టర్‌ బీసీరాయ్‌ జన్మదినాన్ని జాతీయ వైద్యుల దినోత్సవంగా నిర్వహిసిన్నట్టు పేర్కొన్నారు. అపోలో ఆస్పత్రి నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్‌ రవి ఆంధ్ర్యూస్‌ మాట్లాడుతూ ప్రస్తుతం మన దేశంలో డాక్టర్లు.. పేషెంట్ల నిష్పత్తి 1:834గా ఉందన్నారు. అసోసియేషన్‌ కన్వీనర్‌ టి రామస్వామియాదవ్‌, హైదరాబాద్‌ డాక్టర్స్‌ ఫోరం కన్వీనర్‌ డాక్టర్‌ కెప్టెన్‌ రవీంద్రకుమార్‌, ప్రొ. చక్రవర్తి, డాక్టర్‌ రాజేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో..

శేరిలింగంపల్లి: మదర్‌ సేవా సమితి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి అర్బన్‌ ప్రైమరీ హెల్త్‌ సెంటర్‌లో డాక్టర్స్‌ డే నిర్వహించారు. మెడికల్‌ ఆఫీసర్‌ డాక్టర్‌ ఉమాదీపిక, డాక్టర్‌ జోత్స్న, డాక్టర్‌ రాకేష్‌ల కార్పొరేటర్‌ రాగం నాగేందర్‌యాదవ్‌, మదర్‌ సేవా సమితి చైర్మన్‌ బద్దం కొండల్‌రెడ్డిలు సన్మానించారు. కార్యక్రమంలో గోపీనగర్‌ అధ్యక్షులు గోపాల్‌ యాదవ్‌, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, మహేష్‌చారి, తుకారాం, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన హైదరాబాద్‌ సూపర్‌లీగ్‌– 2025



రాయదుర్గం: శ్రీనిధి డెక్కన్‌ ఎఫ్‌సీ సమర్పణలో హైదరాబాద్‌ లిటిల్‌స్టార్స్‌ సాకర్‌ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'హైదరాబాద్‌ సూపర్‌లీగ్‌–2025' ముగిసింది. రాయదుర్గంలోని గేమ్‌ ఆన్‌ అరీనాలో నిర్వహించిన ఈ సూపర్‌లీగ్‌ హైఎనర్జీ ఫైనల్స్‌ సబ్‌ జూనియర్‌ ఎస్‌–3, జూనియర్‌ ఎస్‌–5 విభాగాలలో ఫుట్‌బాల్‌ స్ఫూర్తిని ప్రదర్శించారు. సబ్‌ జూనియర్‌ ఎస్‌3 ఫైనల్స్‌లో వారియర్స్‌ ఎఫ్‌సీ పెనాల్టీ షూటౌట్‌లో ఎఫ్‌కే స్టార్స్‌ ఎఫ్‌సీని ఓడించింది. తేజస్‌ తన క్రీడా నైపుణ్యంతో నాయకత్వం వహించినందుకు మ్యాన్‌ ఆఫ్‌ ది మ్యాచ్‌ అవార్డును గెలుచుకున్నారు. జూనియర్‌ ఎస్‌5 ఫైనల్‌లో ఎఫ్‌కె స్టార్స్‌ ఎఫ్‌సీ–ఐఈఏ ఎఫ్‌సీపై 3.0 తేడాతో ఆధిపత్యం కనపరిచారు. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐకెసీ రాష్ట్ర కన్వీనర్‌ సయ్యద్‌ అబ్దుల్‌ సమీ అథర్‌ పాల్గొని యువ, లిటిల్‌స్టార్స్‌కు ట్రోఫీలను అందించారు.

ఫిట్‌నెస్‌ లేని స్కూల్‌ బస్సులు సీజ్‌

సాక్షి ఎఫెక్ట్‌

ఆల్విన్‌కాలనీ: ఫిట్‌నెస్‌ లేని స్కూల్‌ బస్సులతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో.. ఆల్విన్‌కాలనీ తులసినగర్‌లో ఆగిపోయిన ఓ స్కూల్‌ బస్సును విద్యార్థులు నెట్టుతుండటం, అదే ప్రాంతంలో ప్రమాదం జరగటంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నారు. దీంతో 'ఫిట్‌నెస్‌ లేని బస్సులతో ప్రమాదం' అనే శీర్షికతో 'సాక్షి'లో జూన్‌ 29న ప్రచురితమైన కథనానికి ఆర్‌టీఏ అధికారి శ్రీనుబాబు, ఆయన బృందం మంగళవారం కూకట్‌పల్లి, వివేకానందనగర్‌, ఆల్విన్‌కాలనీ, జగద్గిరిగుట్ట తదితర ప్రాంతాల్లోని పలు స్కూళ్ల బస్సులను తనిఖీలు చేసి సీజ్‌ చేశారు. ఫిట్‌నెస్‌ సర్టిఫికెట్‌, పర్మిట్‌, టాక్స్‌ కట్టని బస్సులను సైతం సీజ్‌ చేసినట్లు తెలిపారు.

సేఫ్టీ కిట్స్‌ అందజేత

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి సర్కిల్‌ పరిధిలో పనిచేసే ఎంటమాలజీ సిబ్బందికి డిప్యూటీ కమిషనర్‌ వి.ప్రశాంతి మంగళవారం సేఫ్టీ కిట్స్‌ అందజేశారు. 93 మందికి సోప్స్‌, హ్యాండ్‌ గ్లౌజ్‌, శానిటైజర్‌, మాస్కులు, రెయిన్‌ కోట్‌, షూస్‌, క్యాప్‌, కొబ్బరినూనె, టవల్‌, బ్యాగ్‌ 11 రకాల వస్తువుల కిట్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్‌ ఎంటమాలజిస్ట్‌ డాక్టర్‌ వెంకట మణికిరణ్‌ , అసిస్టెంట్‌ ఎంటమాలజిస్ట్‌ తనూజ, ఎంటమాలజీ ఫీల్డ్‌ అసిస్టెంట్స్‌ విశ్వ ప్రసాద్‌, లత, అబ్దుల్‌ సత్తార్‌, మహేందర్‌, రవికుమార్‌ తదితరులు పాల్గొన్నారు.